

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 391 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 10 ఏప్రిల్ 2025 | వెల : 4/-



### తెలంగాణతో ఆర్థిక సంబంధాల

## బలోపేతంపై ఆసక్తి

**కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్**

**సోలార్ పవర్, రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, విద్య మా ప్రాధాన్యత రంగాలు**

**సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్

గ్రీన్ పవర్ , రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం - మిగతా3లో

# ఒసాకా-కన్సాయ్ ఎక్స్‌పోకు సీఎం

**15న జపాన్ వెళ్లనున్న రేవంత్‌రెడ్డి బృందం**

**రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరించటంపై ఫోకస్**

**నేడు అహ్మదాబాద్‌కు సీఎం రేవంత్, మంత్రులు**



హైదరాబాద్

జపాన్‌లో జరిగే ఒసాకా-కన్సాయ్ ఎక్స్‌పో- 2025కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. ఈ నెల 15వ తేదీ అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి బయల్దేరి వారు జపాన్ వెళ్తారు. వారి వెంట పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం కార్యాలయ అధికారి అజిత్‌రెడ్డి కూడా వెళ్తారని సమాచారం. ఈ నెల 13వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు జరిగే ఈ ఎక్స్‌పోలో వివిధ దేశాల రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు పాల్గొంటారు. భారత్ నుంచి కూడా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలు - మిగతా3లో

## గ్యాస్ సిలిండర్ ధరల పెంపు


- వాణిజ్య సిలిండర్ ధర రూ.41, గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.50 పెంపు
- కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడి
- ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని స్పష్టం
- ఈ పెంపు భారం వినియోగదారులపై పడబోదని.. చమురు కంపెనీలే దాన్ని భరిస్తాయని స్పష్టం



## తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు..

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఉరుములు, మెరుపులతో కూడా వర్షాలు కురుస్తాయని సమాచారం. ఉపరితల ద్రోణి తూర్పు బీహార్ నుంచి ఈశాన్య జార?ండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకూ కొనసాగనుంది. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కూడా కురిసాయి. - మిగతా3లో






# బీఆర్ఎస్ సభకు 3 వేల బస్సులు

**ఆర్టీసీకి బస్సుల కోసం రూ.8 కోట్లు చెల్లింపు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కేటీఆర్ భేటీ**

**నేడు గ్రేటర్ పరిధిలోని నేతలతో సమావేశం**

**త్వరలో నియోజకవర్గాలకు ప్రచార సామగ్రి**

## రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరం



హైదరాబాద్

వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలవారీగా పార్టీ కీలక నేతలతో వరుస భేటీలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా జన సమీకరణపై పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామాలవారీగా లెక్కలు వేసుకుంటూ వాహనాలు సమకూర్చుకుంటున్నారు. సభకు తరలివచ్చే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల కోసం 3 వేల బస్సులు సమకూర్చాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి దరఖాస్తు చేసింది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిశారు. బస్సులకు అద్దె కోసం రూ.8 కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం నందినగర్ నివాసంలో భేటీ అయ్యారు. జన సమీకరణపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కనీసం రెండున్నర లక్షల మందిని సభకు తరలించాలని సూచించారు. అసెంబ్లీ - మిగతా3లో

# వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా

**పాట్నా :** ఎన్డీఏలో వక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం.ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారంలోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు



హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది.బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. కానీ బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది.టారీఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు.ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది.నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా




కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు.న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు.ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు.అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు.రియాల్ పతనం వల్ల ఇరాన్లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

**ఏలూరు :** అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

## భారత్‌లో ఎయిర్ ట్యాక్సీ...




**హైదరాబాద్ :** భారతదేశంలో ఎయిర్ మొబిలిటీ రంగంలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. సర్లా ఏవియేషన్ అనే ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ దేశంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీ "శూన్య"ను 2028 నాటికి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మొదట ఈ సేవ బెంగళూరులో ప్రారంభించబడుతుంది. ఆ తర్వాత ఢిల్లీ, ముంబై, నోయిడా, పూణే వంటి మహానగరాలకు విస్తరించబడుతుంది.ఈ సేవను భారతదేశం అంతటా 5 సంవత్సరాలలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈఓ అడ్రియన్ ష్మిట్ తెలిపారు. ప్రత్యేక విషయం ఏమిటంటే, దీని ఒక ట్రిప్ ధర ఓలా, ఊబర్ ప్రీమియం క్యాబ్ సర్వీస్‌తో సమానంగా ఉంటుంది. తద్వారా ఇది సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది.శూన్య ఎయిర్ టాక్సీ పూర్తిగా ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేయబడింది. ఇది గంటకు 250 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ఎగరగలదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అయితే, ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి దీనిని 25 నుండి 30 కిలోమీటర్ల దూరంలోని నగర ప్రయాణాల కోసం ఉపయోగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ టాక్సీలో ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్ ప్రయాణించవచ్చు. దీని మొత్తం లోడింగ్ సామర్థ్యం దాదాపు 680 కిలోగ్రాములు. కంపెనీ ప్రస్తుతం దీని నమూనాను ప్రదర్శించింది, అయితే ఉత్పత్తి వెర్షన్‌లో అనేక సాంకేతిక నవీకరణలు చూడవచ్చు.శూన్య ఎయిర్ టాక్సీని కేవలం ప్రయాణీకుల రవాణా కోసం మాత్రమే కాకుండా, అత్యవసర వైద్య సేవల కోసం కూడా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని తీవ్రమైన రోగులను ట్రాఫిక్ నుండి తప్పించి సమయానికి ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత ఎయిర్ అంబులెన్స్ సేవను కూడా ప్రారంభిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఆవిష్కరణ భారతదేశం ఏరోస్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ దిశగా ఒక విప్లవాత్మక అడుగుగా పరిగణించబడుతోంది.


## మ్యాట్రిమోనీ యప్ తో మోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్‌గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్‌లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్‌ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు. పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్

## ఏఐసీసీ మీటింగ్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్,కు ప్రత్యేక గుర్తింపు..

**ఈ సమావేశం పార్టీ బలోపేతం ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రత్యేక దృష్టి..**





**బెల్లంపల్లి,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)**అహ్మదాబాద్ లో జరుగుతున్న ఏఐసీసీ కీలక సమావేశానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరయ్యారు.మొదటిరోజు సిడబ్ల్యుసి,రెండో రోజు ఏఐఐసి సమావేశం,సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం,ప్రజలకు ఏ విధంగా న్యాయం చేయాలని దానిపై చర్చ కొనసాగింది.ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజలకు ఏ పనులు చేస్తే మేలు జరుగుతాయో వాటిని ఈ సందర్భంగా చర్చిస్తారు.ఈ కార్యక్రమంలో మన ఎమ్మెల్యేకు ప్రత్యేక గుర్తింపు రావడం బెల్లంపల్లికె గర్వకారణమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# సంక్షేమ పథకాలకు..నిధులు ఎలా



**హైదరాబాద్ :** రేవంత్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వాటిల్లో ముఖ్యంగా రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటి అమలు కోసం భారీగా నిధులు కావాలి. దీంతో ఆర్థిక శాఖ అధికారులు నిధుల సేకరణపై ఫోకస్ పెట్టారు.తెలంగాణ ప్రభుత్వం రెండు సంక్షేమ పథకాలను ప్రతిష్మాత్మకంగా భావిస్తుంది. వీటి అమలు కోసం మూడు నెలల్లో దాదాపు రూ.15 వేల కోట్లు అవసరం అని తెలుస్తోంది. ఆ నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ వనరులు, రుణాలపై ఆర్థిక శాఖ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని.. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు.రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా.. ఇప్పుడు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులను ఎంపిక చేసి.. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ పథకానికి రూ.6 వేల కోట్లు ఇస్తామని స్పష్టం చేసింది. జూన్ 2 నాటికి ఈ పథకం కోసం రూ.6 వేల కోట్లు నిధులు కావాలి.ఇక జూన్ నుంచే ఖరీఫ్ పంటల సాగు సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. రైతు భరోసాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు పంటలకు కలిపి.. రూ.18 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. వీటిలో రూ.9 వేల కోట్లను ఖరీఫ్ సాగుకు పెట్టుబడి కింద వ్యవసాయ శాఖకు విడుదల చేయాలి.ఈ రెండు పథకాల అమలు కోసం జూన్ నాటికి రూ.15 వేల కోట్లను ఆర్థిక శాఖ సిద్ధం చేయాల్సి ఉంది. దీంతో అధికారులు నిధుల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇతర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కూడా మరిన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల ఒకటిన ప్రారంభం కాగా.. ఈ నెల 8న బాండ్ల విక్రయం ద్వారా రూ.2 వేల కోట్ల నూతన రుణాల సేకరణకు ఆర్థికశాఖ ప్రయత్నాలు చేస్తోంది.మరోవైపు రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం ఈ ఏడాది ఇంధన శాఖకు బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయించింది. వీటి నుంచి విద్యుత్ సంస్థలకు రాబోయే మూడు నెలల్లో రూ.5 వేల కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంటుంది. యువ వికాసం, రైతుభరోసా, విద్యుత్ రాయితీ నిధులు తప్పనిసరిగా విడుదల చేయాల్సినవే. అందుకే వాటికే ప్రాధాన్యమిస్తూ సమీకరిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ భూముల విక్రయాల ద్వారా నిధులు సమీకరించవచ్చని తొలుత భావించారు. కానీ ప్రస్తుతం అది సాధ్యం కాదని తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం ఫోకస్ పెడుతోంది. కొత్త రుణాల సేకరణపైనే ఎక్కువగా ఆశలు పెట్టుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్లు, పాత రుణాలపై వడ్డీలు, అసలు కిస్తీల చెల్లింపులకే సరిపోతోందని తెలుస్తోంది.ప్రభుత్వం ప్రాధ్యాన్యత ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను.. ఇతర మార్గాల ద్వారా సమీకరించక తప్పదని అధికారులు చెబుతున్నారు. అమలు చేయాల్సిన తేదీలు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. అధికారులు కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# కేసీఆర్‌పై మరో కేసు?



**హైదరాబాద్ :** కేటీఆర్ కు అత్యంత అనుచరుడు కొణతం దిలీప్ విదేశీ పర్యటనల ఖర్చు.. కొత్త సెక్రటేరియట్ నిర్మాణానికి అదనపు వ్యయం.. ఇలా చెప్పుకుంటూ పోతే బొచ్చెడు. కానీ ఏ ఒక కేసులోనూ కెసిఆర్ ను రేవంత్ రెడ్డి ఇరికించలేదు. ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు. ఏదో అనుకూల మీడియాలో గట్టి ప్రచారం తప్ప.. ఇంతవరకు ఊదు కాలింది లేదు.. పీరి లేచింది లేదు.. ఇక ఇప్పుడు తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమస్తే తెలంగాణ మీద ఫోకస్ పెట్టింది. గతంలో ఇది లక్ష్మీ రాజానికి చెందింది.అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ దీనిని ఓన్ చేసుకున్నాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజ్ న్యూస్ అప్పటి టిఆర్ఎస్ గొంతుగా ఉండేది. ఇది తెలంగాణ భవన్ కేంద్రంగానే చాలా రోజులపాటు కార్యకలాపాలు సాగించింది. అధికారంలో ఉన్నన్ని రోజులు నమస్తే తెలంగాణ, టీ న్యూస్, తెలంగాణ టుడే పేపర్లకు విపరీతంగా ప్రభుత్వ ప్రకటనలు వచ్చేవి. గత పది సంవత్సరాలలో ఈ మీడియా సంస్థలకు ప్రభుత్వం 348.43 కోట్లను ప్రకటనల రూపంలో ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారుల బృందం ప్రాథమికంగా గుర్తించింది. దీనికి సంబంధించిన దర్యాప్తుని కూడా మొదలుపెట్టింది. ఇక ఇదే విషయంపై సమాచార శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఓపెన్ గా అయిన విమర్శలు చేశారు..” పత్రికలకు సర్కులేషన్.. చానల్స్ కు రేటింగ్ ఆధారంగా టారిఫ్ ఇస్తారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్టాన్ని పరిపాలిస్తున్న సమయంలో సొంత మీడియా కోట్ చేసిన ధరకు సమాచార అధికారులు ఒకే చెప్పారని” ఇటీవల పొంగులేటి ఆరపించారు.ఇక సమాచార శాఖలో పనిచేస్తున్న విశ్రాంత అధికారులు కూడా టిఆర్ఎస్ సొంత మీడియా గా పేరుపొందిన తెలంగాణ టుడే విషయంలోనూ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. నిబంధన ప్రకారం ఒక పత్రిక 18 నెలల పాటు నిరంతరాయంగా పబ్లిష్ అవ్వాలి. ఆ తర్వాత ఇంకా గవర్నమెంట్ యాడ్స్ జారీకి ఎం ప్యానల్ లో చోటు దక్కించుకోవాలి. ఆ తర్వాతే దానికి ప్రకటనలు ఇవ్వాలి. కానీ తెలంగాణ టుడే ఏర్పాటైన మూడు నెలలకే ఆ పత్రికకు ప్రకటనలు ఇవ్వాలని ఉత్తరుడు జారీ అయ్యాయని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. అయితే ఈ ఉత్తర్వులు ఇచ్చింది ఎవరు? వాటిపై సంతకాలు చేసింది ఎవరు.. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ పాటించకుండా మౌఖిక ఆదేశాలతోనే కథ మొదలు పెట్టారా.. అనే అంశాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తులోనే ఇంత వ్యవహార సాగితే.. ఇక తవ్వుతుంటే ఎన్ని విషయాలు తెలుస్తాయో చూడాల్సి ఉంది. మరి దీనిపైనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గట్టిగా దృష్టి సారిస్తుందా.. కెసిఆర్ ను ఫిక్స్ చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ఒకవేళ ఈ కేసు కూడా కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్తే.. ఇకపై కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన ఏ కేసు కూడా ముందుకు వెళ్లదనే అనుకోవాలి.

## ఒసాకా-కన్సాయ్ ఎక్స్‌పోకు సీఎం

-మొదటిపేజీ తరువాయి

పాల్గొననున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరించేందుకు ఒసాకా షోను వేదిక చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో దావోస్ వెళ్లిన రెండు దఫాల్లోనూ దాదాపు రూ.2.20 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి అవగాహన ఒప్పందాలు కుదర్చుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒసాకా ఉత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారని సమాచారం. తెలంగాణలో ప్రభుత్వం ఏయే రంగాలకు ఎలాంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది? ఇక్కడ ఉన్న పెట్టుబడి వాతావరణం, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ లేబర్‌తోపాటు, విద్యుత్, నీటి సరఫరా, భూముల కేటాయింపు, అనుమతులు, రాయితీలు తదితర అంశాలపై రాష్ట్ర బృందం ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు తెలిసింది. గతంలో రాష్ట్రం నుంచి ఇలాంటి షోకేస్ చేసే ప్రయత్నం జరగలేదని ఓ ఉన్నతాధికారి తెలిపారు. నేడు అహ్మదాబాద్‌కు సీఎం: సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం అహ్మదాబాద్ వెళ్లనున్నారు. మంగళ, బుధవారాల్లో అక్కడ జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ఏఐసిసి సమావేశాల్లో పాల్గొనేందుకు ఉదయం ఆయన బయలుదేరి వెళ్లనున్నారు. ఈ సమావేశాల డ్రాఫ్ట్ కమిటీలో సభ్యులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజనర్సింహ, వంశీచంద్‌రెడ్డి ఇప్పటికే అహ్మదాబాద్ చేరుకున్నారు. కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడి హోదాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటారు. బుధవారం జరిగే ఏఐసిసి సమావేశానికి రాష్ట్రం నుంచి ఏఐసీసీలో ప్రాతినిధ్యం వహిస్తున్న 41 మందితోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు హాజరుకానున్నారు. వీరంతా మంగళవారం అహ్మదాబాద్ బయలుదేరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు..

-మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. లంగాణ రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఉరుములు, మెరుపులతో కూడా వర్షాలు కురుస్తాయని సమాచారం. ఉపరితల ద్రోణి తూర్పు బీహార్ నుంచి ఈశాన్య జార?ండ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర తెలంగాణ వరకూ కొనసాగనుంది. దీని ప్రభావంతో హైదరాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కూడా కురిసాయి. మహబూబ్‌నగర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి

-మొదటిపేజీ తరువాయి

చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు. గ్రీన్ ఎనర్జీ , రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. మొదటి దశలో 6,00 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలు ఉన్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభకు 3 వేల బస్సులు

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గాలవారీగా ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలను ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీ ఇచ్చే ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కండువాలు, జెండాలు, వాల్ పోస్టర్లు తదితర ప్రచార సామగ్రి పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. ‘స్వరాష్ట్రాన్ని సాధించాం.. సగర్వంగా నిలబెట్టాం’నినాదంతో ‘ఛలో వరంగల్’పేరిట రూపొందించిన రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఒకటిరెండు రోజుల్లో కేటీఆర్ ఆవిష్కరించనున్నారు.

### నేడు ‘గ్రేటర్’నేతలతో సమావేశం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30కు తెలంగాణ భవన్‌లో జరగనుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ భేటీని సమన్వయం చేస్తారు. సభకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి జన సమీకరణపై ఈ సమావేశంలో చర్చిస్తారు. గ్రేటర్ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉండటంతో జన సమీకరణను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

# కమలదళంలో కోల్డ్ వార్

**హైదరాబాద్ :** “రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం”. ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది.ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది.

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి



కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్. బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు. కిషన్‌రెడ్డి మెతక లీడర్ అని.. ఆయన అధ్యక్షుడిగా ఉంటే తెలంగాణలో బీజేపీ బలపడే ఛాన్సే లేదని గతంలోనే రాజాసింగ్ రచ్చ చేశారు. తాజాగా, అధ్యక్ష మార్పు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజాసింగ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. బండి సంజయ్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్స్ పాస్ చేస్తున్నారు. అటు, కిషన్‌రెడ్డి మాత్రం ఈటల రాజేందర్‌కు కిరీటం కట్టబెట్టాలని గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇలాంటి సందర్భంలో కిషన్‌రెడ్డిని రాజాసింగ్ కార్నర్ చేస్తుండటం.. రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు అంటూ బండి సంజయ్ అతన్ని పొగుడుతుండటంతో.. కాషాయ దళంలో కలకలం నెలకొంది.

## సంపాదకీయం

# వ్యాధులకు మూలం పోషకాహార లోపం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ(ఔనూ), ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం. 1948లో, ఔనూ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించింది. 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించింది. ఔనూ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించేటట్లు ఈ సంస్థ చూస్తుంది. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గచూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమ్రగ విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# వ్యక్తిత్వానికి మచ్చుతునక భగత్ సింగ్



1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్‌తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 - 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడబడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ 'తుపాకులు నాటుతున్నా' అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలజీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్జీ మీద దాడి చేసి, లాల్జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంద్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహారచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. ఝుతీత్ఖుత్ శీట జుఇవఎెఖఅశీఅ వాఅ వావత్వఅఎవ వాట ఇమఖ్ష్త్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.

# ప్రజా సమస్యలను వెలికి తీసిన చైతన్యయాత్ర



విశాలమైన సముద్రతీర ప్రాంతం, అపారమైన ప్రకృతి వనరులు, పరిశ్రమలకు, వాణిజ్యానికి అన్నింటా అనువుగా ఉండే ప్రాంతం కాకినాడ జిల్లా. కాని ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాల పాలన సాగుతోంది. మార్చి 7 నుంచి రెండు రోజుల పాటు సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలే దీనికి నిదర్శనం. రాష్ట్రంలో మొట్టమొదటిగా సిపిఎం ప్రజాచైతన్య యాత్ర కాకినాడ జిల్లా నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటుగా రాష్ట్ర కేంద్రం నుంచి ఎం.హరిబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ సహా 20 మంది, జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు సైకిల్ యాత్రలో భాగంగా ఊరూరా తిరిగి సమస్యలను పరిశీలించారు. సుందరయ్య భవన్ నుంచి మొదలైన యాత్ర జగన్నాథపురం వంతెన మీదుగా తూరంగి డ్రైవర్స్ కాలనీకి చేరుకుంది. కాలనీవాసులు మంచినీటి సమస్యపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తమకు సరఫరా అయ్యే మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, నీటి సరఫరా అధ్వాన్నంగా ఉందని తెలిపారు. నెలకు రూ.1000 నుంచి రూ.1,200 మంచి నీటికే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలిచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు. పగడాల పేట వద్ద మత్స్యకారులు యాత్ర బృందానికి తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. సముద్రంలో చమురు కార్యకలాపాల నేపథ్యంలో వేట తగ్గిపోయిందని, కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం రావట్లేదన్నారు. ఇతర మండలాల్లో మత్స్యకార కుటుంబాలకు ఇస్తున్న రీతిలో ఏడాదికి రూ.70 వేల నష్టపరిహారం ఇవ్వాలని, సర్వే చేసి మత్స్యకార కుటుంబాలను గుర్తించాలని కోరారు. కరప మండలం పగడాల పేట గ్రామానికి చెందిన మత్స్యకారులు, గ్రామ పెద్దలు, సొసైటీ నాయకులు యాత్ర బృందానికి వినతిపత్రం అందించారు. మార్కెట్లో వ్యాపారం చేసుకునే వారికి ఐస్ బాక్సుల కొనుగోలుకు రుణాలు వచ్చేలా చూడాలని కోరారు. అనంతరం యాత్ర గురజనాపల్లి సెంటర్ మీదుగా తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామానికి చేరుకుంది. ఇళ్ల స్థలాల సమస్యపై గ్రామస్తులు వినతిపత్రం అందించారు. తమకు ఉపాధి దొరకడం లేదని ఉపాధి పనులు పెంచాలని మహిళా కూలీలు కోరారు. అనంతరం చొల్లంగి పేటలోని నర్సరీలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు తమకు పనులు సరిపోవడం లేదని, వ్యవసాయ పనులు కూడా లేవని తెలిపారు. కూలి పెంచాలని కోరారు. యుపిఎ ప్రభుత్వంలో సిపిఎం భాగస్వామిగా ఉన్న కాలంలో ఉపాధి హామీ చట్టం తేవడానికి చేసిన కృషిని ఈ సందర్భంగా వివిఎస్ఆర్ వివరించారు. ఈ చట్టంపై జరుగుతున్న దాడిని తిప్పి కొట్టి, చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చొల్లంగి పేటలోని కొబ్బరిచెట్టు పేట కాలనీని సందర్శించారు. అక్కడ కాలనీవాసులు డ్రెయిన్లు లేక ఇళ్ల దగ్గర నిలిచిపోయిన మరుగు నీటిని చూపించారు. మురుగుతో వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర అమలు ఇక్కడ కనిపించట్లేన్నారు. తమకు మూడు నెలలుగా కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని, వాడుకున్న కరెంటు యూనిట్ల కంటే 5 రకాలు చార్జీలు పేరుతో వేసిన బిల్లే ఎక్కువగా ఉందని జి.వేమవరం మహిళలు వాపోయారు. వంద యూనిట్లు వాడుకుంటే రూ.3,500 బిల్లు వచ్చిందిని తెలిపారు. కొత్తూరు ఎస్‌సి కాలనీలో పెద్దలతో, కొత్తూరు మహాలక్ష్మి గుడి ఆవరణలో మత్స్యకార పెద్దలతో బృందం సమావేశమైంది. 2024 వేట నిషేధ పరిహారం నేటికీ రాలేదని మత్స్యకారులు తెలిపారు. బోట్లకు రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో వేటకు వెళ్లే చాలా మంది పేర్లు నమోదు కాలేదని తెలిపారు. సొసైటీలకు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందించాలని వారు వినతిపత్రం అందించారు. పటవల గ్రామంలో కౌలు రైతులు వినతి పత్రం ఇచ్చారు. కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, కులం పేరున ఒసిలకు భరోసా ఇవ్వడం లేదని తెలిపారు. పాత కోరంగి వెళ్లడానికి నిర్మించిన రోప్ వే స్థానంలో పర్మినెంట్ బ్రిడ్జి నిర్మించాలని, ఆక్వా పరిశ్రమల కాలుష్య కారకాలు కోరంగి నదిలో కలిసి పాత కోరంగి పంట కాలువలోకి వచ్చి తమ పంట పొలాల్లో దిగుబడి తగ్గిపోతుందని, దీన్ని నివారించాలని గ్రామస్తులు కోరారు. ప్రతాప్ నగర్ కాలనీలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉపాధి లేక గ్రామంలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. తాళ్లరేవు పంచాయతీ మాధవ రాముడు పేట శ్రీరామ నగర్‌లో మురుగునీటి పరిస్థితిని ప్రజలు బృందానికి చూపించారు. రెడ్డివారి పేట ప్రజలు బృందంతో మాట్లాడుతూ జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయిలు వేశారని, కాని వీటి నుంచి నేటికీ నీరు రాలేదని వాపోయారు. నీరు లేక ఎండిపోతున్న చేలను రైతులు బృందానికి చూపించారు. దశాబ్దాలుగా అన్ని కులాల వారు ఇక్కడ సాగు చేసుకుంటున్నారని, నేటికీ భూమిపై హక్కు పత్రాలు ఇవ్వలేదని రైతులు వాపోయారు. సాగునీటి కోసం తాళ్లరేవు ఇరిగేషన్ ఆఫీస్ దగ్గర రైతులు చేస్తున్న ఆందోళనకు ప్రజా చైతన్య యాత్ర బృందం మద్దతు తెలిపింది. సిపిఎం, కౌలు, రైతు సంఘం నాయకులు సాగునీటి కోసం వారం రోజులుగా చేస్తున్న ఆందోళనలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఆయన అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. అనంతరం అధికారులు స్పందించారు. మోటార్లతో నీటిని తోడి చేలకు అందించే చర్యలు చేపట్టారు. నీలపల్లి పంచాయతీ సిద్ధార్థ నగర్ శ్మశాన సమస్యను పరిశీలించారు. మండలంలో సాగునీటి సమస్యకి కారణంగా వున్న ఇంజరంలోని ఆర్ అండ్ బి వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. కాలువపై అడ్డంగా నిర్మించిన చప్టా కారణంగా నీరు రావట్లేదని రైతులు బృందానికి తెలిపారు. తక్షణమే వంతెన నిర్మించాలని కోరారు. అనంతరం జార్జి పేట పంచాయతీ తూర్పు పేటలో కోరంగి కంపెనీ భూములు సమస్యపై ప్రజలు బృందానికి వివరించారు. తాళ్ళరేవు పంచాయతీ రచ్చవారిపేట మత్స్యకార గ్రామంలో సమస్యలను వివరించారు. కోరంగి కాలువలోకి ఆక్వా కంపెనీలు వ్యర్థాలను వదిలేస్తున్నాయని, దాంతో నీరు కలుషితమై కాలువలో చేపల వేటకు వీలు లేకుండా పోయిందన్నారు. కరప మండలం, కాజులూరు మండలాల్లోనూ ప్రజా చైతన్య యాత్రలు జరిగాయి. కరపలోని నక్క వారి పేటలో విషజ్వరాలు ప్రబలిన ప్రాంతంలో బృందం పర్యటించిది. ఇక్కడ వందకు పైగా దళితుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒకు వినతిపత్రం అందించారు. కాజులూరు మండలం ఒంటితాడి గ్రామంలో మత్స్యకారుల కాలనీలో తీవ్ర తాగునీటి సమస్యను బృందం గుర్తించింది. స్థానిక సమస్యలపై సిపిఎం కృషి ప్రారంభమైంది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. ప్రజలు కూడా ఇందులో భాగస్వాములైతే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

# రామంతాపూర్ టీవీ స్టూడియో వద్ద ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు







చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, వంగాల సతీష్ గుప్తా

**ఉప్పల్,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** రామంతాపూర్ లోని టీవీ స్టూడియో మెయిన్ రోడ్ రహదారిపై ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిధులు ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రామంతాపూర్ బిజెపి 9 వ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా,లు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ మెంబర్స్ మేడ్చల్ జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్తా,కొత్తపల్లి రమేష్ గుప్తా, ఊరే నాగేష్ గుప్తా,భువనగిరి శ్రవణ్ రామంతాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్ గుప్తా, విశ్వనాధ్ మంజునాథ్ గుప్తా, వెంకటేష్ గుప్తా,ఉప్పు మాణిక్యం,ఎర్రం శ్రీనివాస్ గుప్తా, తిరుపతి గుప్తా, ప్రసాద్,పోల వెంకటేష్ గుప్తా రామంతాపూర్ సీనియర్ సిటిజన్ ముఖ్య సలహాదారుడు పెండ్యాల నారాయణ గుప్తా,బిజెపి బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ మైసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సీనియర్ లీడర్ మామిండ్ల సుధాకర్ యాదవ్, గొట్టేటి మల్లేష్ యాదవ్, ఆర్యవైశ్యులు సీనియర్ సిటిజన్ మెంబర్స్ ఐవిఎఫ్ మెంబర్స్, మహిళా ఐవిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభించండి

లేదంటే తానే స్వయంగా దీక్షకు దిగుతాను

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అధికారులకు హెచ్చరిక

**ఉప్పల్,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభించాలని,లేని పక్షంలో తానే స్వయంగా దీక్షకు దిగుతానని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సంబంధిత అధికారులకు హెచ్చరించారు. ఉప్పల్ ప్రధాన సమస్య ఎలివేటెడ్ కారిడార్ సమస్య పరిష్కరించాలని బుధవారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యపై వెంటనే స్పందించిన ఈటల రాజేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. కారిడార్ సంబంధించి పనులు ప్రారంభం కానీ పక్షంలో దీక్ష చేపడతానని అధికారులని హెచ్చరించడం జరిగింది. వెంటనే కింద ఉన్న రోడ్లు అయినా వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బలవంతచారి,తీగ విఠల్ రావు ముదిరాజ్,శ్రీధర్ గుప్తా,షామీర్పేట్ హనుమంత్ రెడ్డి ఆదిలక్ష్మి ఈగల లక్ష్మణ్,శ్రవణ్ కుమార్ గౌడ్ దువ్వాళ రమేష్,ఎల్లగౌని శ్రీనివాస్ గౌడ్,అంజి రెడ్డి,అడెపు రమేష్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి మద్దెల పద్మ,నామ అనిత శారద మైత్రి స్వామిగౌడ్,సతీష్ గౌడ్ భాగ్యరాజ్ రాహుల్ వెంకట్ వినయ్ నిశాంత్,శుభం రాజ్ లక్ష్మణరావు, అనిల్ విజయ్ అభినయ్ రవికాంత్ శశిధర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని హెచ్ బీకాలనీ ఫేజ్-1 ఓం శాంతి బిల్డింగ్ గల్లీలో రూ.2 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ. ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని,అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే,డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వేణుగోపాల్,ఏఈ లింగారావు,కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్,ప్రతాప్ రెడ్డి,శివప్రసాద్, ఎన్ఎన్ చారి హరికృష్ణ కాళిదాస్ దేవేందర్ కుమార్, బాలయ్య గౌడ్,చారి,మల్లేష్ గౌడ్,పూస రమేష్, మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,నిసార్ అహ్మద్ గోరి,నవీన్,కాలనీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## చంద్రవెల్లి గ్రామంలో పిడిఎస్ బియ్యం పంపిణీ..

ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్



**బెల్లంపల్లి,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** మన బెల్లంపల్లి నియోజక ఎమ్మెల్యే వినోద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకురి రాంచందర్ ఆదేశాను సారం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామ పిడిఎస్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్,సెక్రటరీ ప్రశాంత్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి దామోదర్ గౌడ్,చిలుముల శ్రీనివాస్,కంపెల చంద్రశేఖర్,ఎండి రియాజ్, గణేష్,రవి,కళ్యాణం శంకర్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిసి రోడ్డు పక్కలకు మట్టి వేయాలి..



**బెల్లంపల్లి,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలంలో వివిధ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతుండడం అభినందించదగ్గ విషయమని, ఆలాగే ప్రజలు అధికంగా నివసించే ప్రాంతాలలో కూడా సిసి రోడ్లు వేయాలని తెలుగుదేశం పార్టీ తాండూర్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తెలిపారు. కిష్టంపేట తంగళ్ళపల్లి వివిధ గ్రామాలలో కాస్త చిన్నగా ఉన్న రోడ్లలో సిసి రోడ్లు వేయడం లేదని అక్కడి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే సిసి రోడ్లు పూర్తయిన కొన్ని గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా మట్టి వేయకపోవడం వలన రెండు వాహనాలు ఎదురెదురుగా వెళ్లినప్పుడు వాహనాలు రోడ్డు దిగడంతో ఇబ్బందులు పడుతున్నారని,అలాగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ విషయమై చర్యలు తీసుకోవాలని తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడివో శ్రీనివాస్ కు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని దాసరి శ్రీనివాస్ ఒక ప్రకటలో తెలిపారు.

## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కిస్మత్ పుర్ శాఖ సభ్యులు..



**గండిపేట్,ఏప్రిల్ 09** రిటైర్డ్ ఉద్యోగులంతా కలిసికట్టుగా సంఘాన్ని ఏర్పాటు చూసుకోవడం అభినందనీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెల్లడించారు..బుధవారం తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కిస్మత్పూర్ శాఖ సభ్యులు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిశారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అభివృద్ధి కోసం తన సహశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి. రామచంద్రరావు,గౌరవ అధ్యక్షులు ఏ.సత్తయ్య గౌడ్,ఎం.దశరథ్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు ఏ. రామచంద్ర రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి.విట్టలయ్య ముదిరాజ్,సంయుక్త కార్యదర్శి ఎం.భగవాన్ దాస్, కార్యనిర్వహక కార్యదర్శి యస్.స్వామి,కోశాధికారి సిహెచ్ వి మధుసూదన రావు,ఉప కోశాధికారి కే. సత్తయ్య యాదవ్,కార్యవర్గ సభ్యులుగా ఏ. నారాయణరెడ్డి,కే.అనంతయ్య,అశోక్ రెడ్డి,సి.దశరథ్, కేశవరెడ్డి,అడ్వైజర్లుగా ఎం.శంకరయ్య ముదిరాజ్,కె. పాండుగౌడ్,బి పాపయ్య యాదవ్,జి.గోపాల్ రావు,డి.మల్లేష్ ముదిరాజులు ఉన్నారు.

# శ్రీ రామచంద్రస్వామి పట్టాభిషేకంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఏప్రిల్ 09(సూర్యరేఖ)** ఉప్పల్‌లో భద్రాదిగా ప్రసిద్ధిగాంచిన సుప్రసిద్ధ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణో త్సవాలో భాగంగా వారం ఉదయం శ్రీ రామచం ద్రస్వామి సామ్రాజ్య మహా పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు.మహా పట్టాభిషేకం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆ భగవంతుని ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు ఆలయ పండితులు మో త్కూరి రాఘవదాను మోత్కూరి కృష్ణశర్మ, ఎం.వి. శర్మ, ఎం.అక్షయ్ శర్మ,తదితరుల ఆధ్వ ర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉప్పల్ లో సుప్రసిద్ధ శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం లో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నా రు.ఉత్సవాలో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి 12 వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వహకు లు తెలిపారు.ఈనెల 10న విమాన రథోత్సవం 11న చక్రతీరం వసంతోత్సవం శృంగార డోలోత్స వం 12న హనుమంత్ విజయో త్సవం ఉంటుంద ని ఆలయ పండితులు తెలిపా రు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి ముష్యం శ్రీనివాస్,జెట్టా కిషోర్, పిల్లి నాగరా జు అన్య బాలకృష్ణ,నిరంజనా చారి, గడ్డం పాపిరె డ్డి నాగుల శ్రీనివాస్,రంగా భాస్కర్ గౌడ్,కల్పనా రెడ్డి,ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఊరికి వెళ్దాం..బస్తీకి పోదాం" జయప్రదం చేయండి..





## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** ఊరికి వెళ్దాం బస్తీకి పోదాం" కార్యక్రమాలను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.బుధవారం బిజెపి ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా తాండూరు మండలంలో బిజెపి ముఖ్య నేతలు,కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రతి గ్రామానికి బిజెపి గురించి, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియ చేయాలని అన్నారు.ఈ నెల 10,11,12 తేదీల్లో బిజెపి కార్యకర్తలు గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, మండల అధ్యక్షులు భరత్ కుమార్,సీనియర్ నాయకులు తుకారాం మహీధర గౌడ్,సురేష్, మల్లేష్,పుట్ట కుమార్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ కార్మిక సంఘానికి ఎంఆర్ పిఎస్ నూతన అధ్యక్షుడిగా రాసకొండ శ్రీనివాస్





**బెల్లంపల్లి,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కమిటీ రామగిరి మహేష్ మాదిగ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి మండల ఇంచార్జ్ జిలకర శంకర్ మాదిగ నూతన కమిటీని శాలువతో సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...ఈ ఎన్నికలో ఎన్నికైన,అభ్యర్థికి అభినంద నలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, రమేష్,రాజేశ్వరి అధికార ప్రతినిధి తోటపల్లి ప్రతాప్ ప్రధాన కార్యదర్శి,బాల రాజు,కార్యదర్శి మధునయ్య సెక్రటరీ శేఖర్ కోశాధికారి రాములు ఎం ఆర్ పిఎస్ ముఖ్య నాయకులు చిన్నరాజం మచ్చ రాజేష్,నాతర శివ ప్రధాన కార్యదర్శి,రత్న మైలయ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్ లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ..




**ఉప్పల్,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం బుధవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు డివిజన్ ఇంచార్జి పసునూరి ప్రకాశ్ రెడ్డి నెత్రుత్వంలో హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హబ్సిగూడ డివిజన్ కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సి గూడా డివిజన్ గాంధీ గిరిజన బస్తీ, శోభననగర్లలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లోహబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్– సెక్రటరీ ధర్మేందర్ నాయక్ (ధర్మ) చింతల బాబురావు, మురళీ కృష్ణ ముదిరాజ్,హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,రాజన్న,జవీద్, సాయి,షేక్ షబ్బీర్, బాబు,గంగాధర్,అఖిల్ సుమన్ నాయక్, లక్ష్మీనారాయణ జయత, లలితా కమలమ్మ,సుగుణ,లలిత తదితరులు పాల్గొన్నారు.


## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి..

**సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి కిషన్**



**తుర్కయంజాల్,ఏప్రిల్ 09** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ చౌరస్తాలో వంట గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు,తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు 2024 నుంచి క్రమంగా తగుతున్న కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం దేనికి సంకేతం అన్నారు.కేంద్ర ప్రభుత్వం వైఖరి వలన పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం పెరుగుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కేంద్రం వైఖరికి నిరసనగా పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, భాస్కర్, మాల్యాద్రి,నాయకులు యాదగిరి,రాములు, యాదయ్య, హనుమంత్ రెడ్డి,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షునికి సన్మానం



**కామారెడ్డి,ఏప్రిల్09(సూర్య రేఖ)** దేవునిపల్లి కిసాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పంతులు శ్రీనివాస్ ను కామారెడ్డి పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వలిపిశెట్టి రాజలింగం,ఆర్య వైశ్య సంఘం పిఆర్ఓ భాస్కర్ లు ఘనంగా సన్మానించారు.అనంతరం వలిపిశెట్టి రాజలింగం మాట్లాడుతూ..మున్ముందు పంతులు శ్రీనివాస్ మరి న్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర







**నాలుగవ రోజు నాచారం డివిజన్**

**నాచారం ఓల్డ్ విలేజ్ లో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ**

**నాచారం,ఏప్రిల్ 09 (సూర్యరేఖ)** ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాచారంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కోర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు వారు బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.వారి ఆశయాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక.ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం.అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత" అని అన్నారు.ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి,రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువజన సంఘాలు,ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.కృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సేవాలాల్ వెంకటేశ్ నూతనకంటి రాజు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి,సునీల్ రెడ్డి,బండారి రఘు రాకేష్, గొల్లం నరేష్ నరేష్ జాఫర్,సిహెచ్ బాలరాజ్ మహమ్మద్ షాహిద్,బాలరాజ్, నర్సింగరావు అజీమ్,సంతోష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ జి.రాకేష్,రాజేష్,కుమార్,చంద్రశేఖర్ మహేష్ చందు నాయక్ సుజాత,ఉమా,షాహీన్ లీలావతి సేవ్లాల్ వెంకటేష్ భారతమ్మ,పూర్ణిమ లక్ష్మి,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి





**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 09** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందితో పాటు టైం స్కేల్ ఉద్యోగులు,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు.రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర సిబ్బంది సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖల మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.



**ఉద్యోగుల సమస్యల సాధన కోసం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిరంతర కృషి..**

**- ఎం.శ్రీనివాస్ యాదవ్**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (అధికారిక) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమోషన్లు కల్పించాలని సూచించారు. అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లందరికి 12,18,24 సంవత్సరాల కు ఇవ్వాల్సిన స్కేల్ ల ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యా,పరిశోధన సంస్థలలో ఉన్న వర్శిటీ క్వార్టర్లను బాగు చేసి సిబ్బందికి వాటిని కేటాయించాలన్నారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న క్వార్టర్లలో మంచినీటి సౌకర్యంతో పాటు కరెంటు సౌకర్యాలను మెరుగు పరచాలన్నారు.టైం స్కేల్ ఉద్యోగులకు పదవీ విరమణ సమయంలో గ్యాట్యూటీగా రూ.3 లక్షలు ఇవ్వడానికి వర్శిటీ ఉన్నతాధికారులు ముందుకు రావడం సంతోషకరమని,అదే సమయంలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షలను వారి కుటుంబ సభ్యులకు ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్శిటీలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల వారికి ప్రమోషన్లు,రెక్వెస్ట్ ట్రాన్స్ఫర్లు చేయాలన్నారు. ఉద్యోగుల మెడికల్ ఇన్సూరెన్స్ కోసం ఒక్కోక్క ఉద్యోగికి రూ.16 వేల చొప్పున ఇచ్చినట్లయితే మిగతా మొత్తాన్ని కలుపుకుని మేము చేసుకుంటామన్నారు.10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్టు లేబర్లకు టైంస్కేల్ ఉద్యోగాలను ఇవ్వాలన్నారు.

**నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను ప్రకటిస్తు సర్వ సభ్య సమావేశంలో తీర్మాణం చేశారు. ఇక ముందు ప్రకాశ్ గౌడ్ ఉద్యోగుల పక్షాన పోరాడుతారన్నారు.

**ఈ నెల 11న ఎలక్షన్ ఆఫీసర్ లతో సమావేశం..**

వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీటింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ కోసం ఈ నెల 11న ఉద్యోగ సంఘం నేతలతో వర్శిటీ నియమించిన ఎలక్షన్స్ నిర్వాహణ అధికారులు డాక్టర్ శ్రీధర్,సహ అధికారి డాక్టర్ లతీఫ్,లు సమావేశం కానున్నారని నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసయేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీని వాస్ యాదవ్ తెలిపారు.ఆ రోజున ఎన్నికల తేదీలు ప్రకటించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేని ముజీబ్, రాజేంద్రగగర్ తాలుకా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కరణం యాదయ్య ముదిరాజ్,ఎం.ఎ నయీమ్,జి.అంజ య్య గౌడ్,వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎస్.జయరాం, వి.యాదగిరి,ఎస్కే నజీర్, పరమేశ్వర్,రవీందర్రెడ్డి, సులోచన, సుమలత, సునీత,రమేశ్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పలువురు నాయకుల చేరిక



**శివ్వంపేట,మార్చి09(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన వడ్ల సంతోష్,బిల్లా సంతోష్,ముయ్యడి నాగరాజు, మహమ్మద్ మోహిష్ కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభు లింగం గౌడ్,కే.వెంకటేష్,మైనార్టీ నాయకులు షేక్ అలీ,సద్దాం హుస్సేన్, ఆంజనేయులు,మెతుకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి రండి

**నౌసి లాల్ నాయక్**



**కామారెడ్డి,ఏప్రిల్09(సూర్య రేఖ)** కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ చుక్కాపూర్ ఆలయ కమిటీ చైర్మన్,పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ హాజరవుతున్నారని మాచా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నౌ సి లాల్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.కావున మాచారెడ్డి మండల కార్యకర్తలు సీజన్ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,గ్రామ అధ్యక్షులు యువజన నాయకులు,చైర్మన్లు,డైరెక్టర్లు,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు అంద రూ వచ్చి ప్రమాణస్వీకారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పెద్దమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేవీఆర్



**కామారెడ్డి,ఏప్రిల్09(సూర్య రేఖ)** కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ కళ్యాణ మహోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు కామారెడ్డి నియోజకవర్గంపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి,శ్రీనివాస్,శ్రీకాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎంపీ బీబీ పాటిల్**



**కామారెడ్డి,ఏప్రిల్ 09(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ రూరల్ గ్రామాల్లో కల్తీ కల్లు తాగి అవస్థకు గురైన బాధితులను బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్,నిజామాబాద్ మాజీ శాసనసభ్యులు లక్ష్మీనారాయణ,కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజు,లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరామర్శించారు.బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ... బాధితులకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని వైద్యులను బివి పాటేల్ కోరారు.కల్తీ కల్లు తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కల్తీ కల్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,వెంటనే వారిని అరెస్టు చేయాలని ఆయన అన్నారు.ఇప్పటివరకు శాంపిల్ రిపోర్టు రాకపోవడం శోచనీయమని అన్నారు అధికారులు బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను వారు కోరారు.ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...కల్తీ కల్లు తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,వారి లైసెన్సులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ... బాధితులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీకాంత్,ఎంపీడీవో చెన్నారెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్,సర్పంచ్ల ఫోరం మండల శాఖ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి,ఇబ్రహీంపూర్ సొసైటీ వైస్ చైర్మన్ తానిషా, దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,ఐకెపి ఏపీఎం లక్ష్మి నరసమ్మ పార్టీ నాయకులు రాజిరెడ్డి,మాధవరెడ్డి, హలియా నాయక్,శ్రీకాంత్ యాదవ్,డిష్ రాజు, నాగరాజు యాదవ్,శ్రీనివాస్ రెడ్డి తో పాటు వివిధ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు విక్రయిస్తున్నట్లు గత 45 రోజుల క్రితం సూర్యరేఖ దినపత్రికలో వచ్చిన విషయం విధితమే అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి సమస్య ఇందాక తెచ్చారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ప్రధాని మోడీ సారధ్యంలో ముందుకు వెళ్తున్న బీజేపీ







## ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 09** దేశంలో కీలక బిల్లులు ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమంలో బీజేపీ పార్టీ ముందుకు సాగిపోతుందని బీజేపీ మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన క్రియాశీలక సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని డివిజన్ నాయకులకు,కార్యకర్తలకు బీజేపీ సాధించిన విజయాలను వివరించారు.ప్రధానంగా త్రిబుల్ తలాక్,370 ఆర్టికల్,ఈ మధ్యకాలంలో పార్లమెంట్లో విజయం సాధించిన వక్స్ బోర్డ్ సవరణ బిల్లు,రాబోవు భవిష్యత్ కార్యక్రమాలకు సంబంధించి బూత్ స్థాయిలో ప్రజలకు తెలియజేశారు.ఇదే స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జోగి రవి చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి నెల్లుట్ల జగన్,సంతోష్ గౌడ్ సిహెచ్ వెంకటరమణ గుప్తా,నర్సి రెడ్డి,వల్లూరి శ్రీనివాస్ సూర్ రెడ్డి వినయ్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి రాజ్ కుమార్,బొల్ల రామకృష్ణ,శ్రవణ్ కుమార్ మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,గూడూరి అంజి మహిళా నాయకురాలు ఉడుత లక్ష్మి, అరుణ్ సచిన్ షిండే, శంకర్ రెడ్డి, బండి నరోత్తం రెడ్డి,ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలి

**రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి,జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,లు**




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 09** ప్రజలు బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న అరాచకాలను చూశారని,బీజేపీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి,జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,లు అన్నారు.బుధవారం అత్తాపూర్ డివిజన్ క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ...పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గావ్ చలో గర్ చలో అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా గుడులు,బడులు స్వచ్ఛభారత్ చేయాలని కోరుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్,మల్లారెడ్డి,వై.శ్రీధర్,ఎం.కొమురయ్య,డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,కే.సుధాకర్,ఆర్. రాజశేఖర్,ఎన్ రమేష్,జయానంద రెడ్డి,విజయ్ కుమార్,బాల్ రెడ్డి,కిరణ్,కిట్టు,జగన్,వెంకట్ రెడ్డి,శశికాంత్ శర్మ, విజయ,స్వామి,ముఖేష్,రాజు పైల్వాన్,సరితారెడ్డి,గాయత్రి,అనురాధ,విజయ,శేఖర్ శెట్టి,విశాల్ శర్మ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డివిజన్ లో బీజేపీ ఆవిర్భావ వేడుకలు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 09** భారతీయ జనతా పార్టీ రోజురోజుకు ప్రజల్లో బలపడుతుందని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు అధ్యక్షతన బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం ఉప్పర్ పల్లి పార్టీ ఆఫీస్ లో నిర్వహించారు.ఈ నెల 15 వ తేదీ వరకు కార్యాచరణ ప్రకటించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా శివరాంపల్లిలో బీజేపీ జెండా ఆవిష్కరణ,స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం,11వ తేదీన ఉదయం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ఉప్పర్ పల్లి పార్టీ ఆఫీస్ లో సాయంత్రం 5 గంటలకు సీనియర్ నాయకులు,కరసేవకులు,వివిధ కుల సంఘాల నాయకులకు సన్మానం,12 వ తేదీన హనుమాన్ జయంతి కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొనాలని,13న ఉదయం బుద్వేల్ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం వరకు,బైక్ ర్యాలీ నిర్వహించి విగ్రహాన్ని శుభ్రం చేసే కార్యక్రమం,14వ తేదీన భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి బొక్క బాల్ రెడ్డి,వేముల మల్లేష్,కె హరి కిషన్ జి,కోరని క్రాంతి, ఎస్.విట్టల్,కీర్తి,శ్రీను,బండారి బాలకృష్ణ,గొనె శ్రీకాంత్ రెడ్డి,కె.మల్లేష్ చారి,ఆర్ రాకేష్ గౌడ్,యూ.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఒగ్గుడోలు కళాకారుల అభివృద్ధి



**మంథని,ఏప్రిల్09(సూర్యరేఖ)** తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఒగ్గుడోలు కళాకారుల అభివృద్ధి సాధ్యమని మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు కళాబృందం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలవేన రమేష్ పేర్కొన్నారు.మంథని మండలం నాగపల్లి గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవతో,కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో,సాంస్కృతిక పర్యాటకశాఖ,మల్లికార్జున స్వామి ఒగ్గుడోలు కళాబృందం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారులకు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ..ఒగ్గు డోలు కళాకారుల తరఫున మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలని,త్వరలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శిక్షణ క్యాంపు మరలా ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.శిక్షణ క్యాంపుకు భారీ ఎత్తున స్పందన వచ్చిందని సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## మార్గదర్శి విద్యావిహార్ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే




**గోదావరిఖని,ఏప్రిల్09(సూర్యరేఖ)** గోదావరిఖని పట్టణంలో ఫైవ్ ఎంక్లైన్ మార్గదర్శి విద్యా విహార్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సాంస్కృతిక క్రీడా కార్యక్రమాన్ని బుధవారం మార్గదర్శి హై స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ..గోదావరిఖనిలో గత 28 సంవత్సరాలుగా తల్లిదండ్రుల ఆశలకు,విద్యార్థి స్థాయి ఏదైనా ఫలితమే మా లక్ష్యంగా మీ ఆశీస్సులతో ముందుకు సాగుతూ,మరెన్నో అద్భుత విజయాలను సాధిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్గదర్శి స్కూల్ కరస్పాండెంట్ లక్కాకుల రవి,విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపక బృందం,పోషకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# “బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమింగ్ లకు అలవాటు పడొద్దు

**బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,ఏప్రిల్09(సూర్య రేఖ)** జిల్లాలో ఎవరైనా క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్స హించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందు బాటులోకి రావడంతో పాటు,సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు సందేశాలకు యువత ఆకర్షితుల్కై సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు,ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టు బడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణా లకు పాల్పడుతున్నారన్నారు.ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని,ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపియల్ సిజన్ ప్రారంభం అయిందన్నారు.ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు,వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని,పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు.జిల్లా పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని,ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించ డం జరుగుతుందని ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకు గాని లేదా డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడునని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# రేపటి నుండి డి -83, డి - 86 కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు విడుదల

**వృథా చేయకుండా అవసరం మేరకు పంటలకు సాగునీరు వాడుకోవాలి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి,ఏప్రిల్09(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలకు,పెద్దపల్లి నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు చివరి తడి కింద ప్రత్యేకంగా డి-83,డి -86 ప్రధాన కాల్వల రేపటి నుండి అనగా ఈ నెల 10 నుండి ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం గతంలో నిర్ణయించిన మేరకు సాగునీటి సరఫరా గడువు ముగిసినా అక్కడక్కడా వరి, మొక్కజొన్న పంటలకు కొంతమేర సాగునీరు అవసరమని గుర్తించి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సీఎంను చివరితడి నీటి సరఫరాకు ఒప్పించామని తెలిపారు. నాలుగు రోజుల పాటు రెండు ప్రధాన కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు సరఫరా చేస్తామని రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు అడుగంటిన దృష్ట్యా కేవలం తాగునీటి అవసరాలకే నీటిని వినియోగిస్తారని అన్నారు. అయినా మంత్రుల సహకారంతో రైతులకోసం ఆఖరు తడి కోసం నీటి విడుదల చేయడానికి సీఎంను ఒప్పించాలని తెలిపారు. నీటి సరఫరా కు అంగీకరించిన సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ఎస్ యుఐ జెండాను ఆవిష్కరించిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి



**టేక్మాల్,ఏప్రిల్09(సూర్యరేఖ)** ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వెంక టస్వామి,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఇన్చార్జీలు ప్రతీక్ సింగ్ ఫహద్ల ఆదేశాను సారం బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల ఎలకుర్తి గ్రామపంచాయతి పరిధిలోని శేరిపల్లి గ్రామ చౌరస్తా వద్ద ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ యుఐ జెండాను ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి ఆవిష్కరించారు.అర్ధ శతాబ్దానికి పైగా ఎన్ఎస్ యుఐని నడిపించిన కృషి, అంకితభావం,ప్రాముఖ్యతను మనం స్మరించుకుందామని అని తెలియజేశారు.విద్యార్థి నాయకత్వానికి మార్గనిర్దేశం చేసే ఎన్ఎస్ యుఐ ఎల్లప్పుడూ నాణ్యమైన విద్య,యువత సాధికారత మరియు సామాజిక సమానత్వం కోసం పోరాటంలో బలంగా నిలిచిందని మన క్యాంపస్‌లు, కమ్యూనిటీలను మెరుగ్గా, బలంగా,మరింత కలుపుకొనిపోయేలా చేసే ప్రయాణాన్ని కొనసాగిద్దామని తెలిపారు.55 సంవత్సరాల ఐక్యత,పురోగతి మరియు సానుకూల మార్పుకు ఇది నిదర్శనం అని ఇదే దృఢ సంకల్పంతో మరింత ముందుకు వెళ్దామని మహేష్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డంపింగ్ యార్డులో ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్

**ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసేందుకే ఈ బయో మైనింగ్ మిషన్**



**కామారెడ్డి,ఏప్రిల్09(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని క్యాసంపల్లి డంపింగ్ యార్డులో నూతనంగా బయో మైనింగ్ మిషన్ ప్రారంభించినట్టు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపల్ డంపింగ్ యార్డులో నూతనంగా ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి వాటిని భూమిలో,వ్యర్థాలలో కలిసి పోకుండా మళ్ళీ పునర్వియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని,కాబట్టి కామారెడ్డి పట్టణ ప్రజలు చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త,పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.దీని వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడమే కాకుండా పరిసరాలు కూడా శుభ్రంగా ఉంటాయనీ అన్నారు.బాధ్యతాయుతమైన కామారెడ్డి పట్టణ ప్రజలుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## వాల్ రైటింగ్ రాసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**పెద్దపల్లి,ఏప్రిల్09(సూర్యరేఖ)** పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గోడపై వాల్ రైటింగ్ రాశారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభను పార్టీ అభిమానులు,కార్యకర్తలు,నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

## జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**రామాయంపేట,ఏప్రిల్09(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలను ఈ నెల 11న శుక్రవారం నాడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని ఆయన తెలిపారు.మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో,అన్ని గ్రామాలలో కుల సంఘాల,బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా జయంతి ఉత్సవాలను అందరు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో 10.30 గంటలకు నిర్వహించే జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ అధ్యక్షులు మెట్టు గంగారం,క్రమ శిక్షణ విభాగం అధ్యక్షులు పోచమ్మల గణేష్,జిల్లా కోశాధికారి సుంకోజు దామోదర్ చారి,నియోజకవర్గ ఇంచార్జ్ మామిడి సిద్ధరాములు,ప్రగతి ధర్మారం గ్రామ అధ్యక్షులు పిట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరులో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బీఆర్ఎస్ నాయకులు



**రామాయంపేట,ఏప్రిల్09(సూర్య రేఖ)** నార్సింగి మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి సభ్యులు బాణాపురం కృష్ణారెడ్డి,పార్టీ అధ్యక్షులు మైలారం బాబుల ఆధ్వర్యంలో గ్రామంలో దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు బాణాపురం కృష్ణారెడ్డి,అధ్యక్షులు మైలారం బాబు మాట్లాడుతూ. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మండలానికి 30 లక్షల రూపాయలను గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ.30 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.రూ.10 లక్షలతో నార్సింగి రైస్ మిల్లు నుండి మిర్జాపల్లి ఎక్స్ రోడ్ వరకు సిసి రోడ్డు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తండాలో రూ.ఐదు లక్షలతో రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. భీమరావుపల్లి రూ.5 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.వల్లూరు గ్రామాన్ని మండలంలోని మొట్టమొదటి అభివృద్ధి గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు.వల్లూరులో ఇంకా ఏమైనా అభివృద్ధి పనులు ఉంటే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్త య్యేటట్లుగా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాహెబ్,మాజీ సర్పంచ్ అంబరీష,ఎల్లబోయిన సురేష్,తొంట శేఖర్,ఎండి షరీఫ్,ఎల్లబోయిన నర్సింలు,పాష,ఇప్పకింది శంకర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వింత ఆచారం

**కరీంనగర్ :** శ్రీరామనవమి సందర్భంగా అంతట సీతారాముల కల్యాణం జరిగితే వేములవాడలో వింత వివాహాలు జరిగాయి. రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సీతారాముల కల్యాణ శుభముహూర్తాన శివపార్వతులు జోగినిలు (ట్రాన్స్ జెండర్స్) శివుడిని పెళ్లి చేసుకున్నారు. ఓవైపు సీతారాముల కల్యాణం జరుగుతుంటే మరోవైపు స్త్రీ పురుష వయోభేదం లేకుండా వేలాదిగా తరలివచ్చిన శివపార్వతులు జోగినీలు, చేతిలో త్రిశూలం, నెత్తిన జిలకర బెల్లం పెట్టుకుని పెళ్లికూతురులా తయారై దేవుడిని పెళ్లి చేసుకున్నారు. త్రిశూలానికి భాషింగం కట్టి, మెడలో రుద్రాక్ష మాల, పసుపు కొమ్ము వేసుకొని ఒకరిపై మరొకరు అక్షంతలు చల్లుకుంటూ తలంబ్రాలు పోసుకుని దేవుడితో పెళ్లైనట్లు భావించారు. వేములవాడలో శ్రీరామనవమికి ఓ ప్రత్యేకత ఉంటుంది. రాజేరాజేశ్వరస్వామి సన్నిధిలో సీతారాముల కల్యాణంతో పాటు శివపార్వతులు జోగినిలు, ట్రాన్స్ జెండర్స్ శివుడిని పెళ్లి చేసుకుంటారు. ఒకే వేదికపై రెండు వివాహ సన్నివేశాలు వేములవాడలో కనిపించడం ప్రత్యేకత. ప్రతి ఏటా శ్రీరామనవమికి కన్నుల పండువలా సీతారాముల కల్యాణంతోపాటు శివపార్వతులు శివుడిని పెళ్లి చేసుకోవడం వింత ఆచారం అనాదిగా కొనసాగుతుంది.వింత ఆచారాన్ని రూపుమాపేందుకు శివపార్వతుల కోసం ప్రత్యేకంగా మహాశివరాత్రి తర్వాత శివ కల్యాణం నిర్వహిస్తున్నప్పటికీ ధారణ చేసుకునే శివపార్వతులు మాత్రం శ్రీరామనవమికే వేములవాడకు వచ్చి దేవుడిని పెళ్లి చేసుకోవడం విశేషం. అనేక దశాబ్దాలుగా సాగుతున్న శివపార్వతుల పెళ్లి విశ్వాసంతో మొదలై, ఆచారంగా పరిణమించింది. జీవనశైలిగా ఇక్కడ దర్శనమిస్తోంది. అలవికాని పేదరికం, తీవ్రమైన అనారోగ్యం, ఎదుగు బొదుగులేని జీవితం, నిరాశావహమైన భవిష్యత్తు వారిని దేవుణ్ణి పెళ్లి చేసుకునేలా చేస్తున్నాయి.వేదికపై ఓవైపు దేవతామూర్తులకు కళ్యాణోత్సవం వైభవంగా సాగుతుంటే, ఆ సన్నిధిలోనే జోగినీలు శివుడిని తమ నాథునిగా భావించి ధారణ చేస్తారు. కేవలం ఈ వివాహం కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా చత్తీస్గడ్, మహారాష్ట్ర ల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నిజామాబాద్ ,జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, కొమరం భీం, మంచిర్యాల, ఆదిలాబాద్, జనగామ, వరంగల్, సిద్దిపేట, మెదక్ జిల్లాల నుండి ఎక్కువగా, ఇతర జిల్లాల నుండి సంఖ్య కాస్త తక్కువగా శివపార్వతులుగా మారిన స్రీలు,పురుషులు, పిల్లలు వేములవాడలో జరిగే శ్రీరామ నవమికి తప్పక హాజరవుతారు. సీతారామ చంద్రులకు తలంబ్రాలు సమర్పించే వేళ వేములవాడ రాజన్న సన్నిధిలో శివపార్వతుల వివాహ ఘట్టం తలంబ్రాల వర్షం కురుస్తున్నట్టు మారిపోతుంది. శివపార్వతులు నవమి రోజున శివుడిని తమ భర్తగా భావించి వివాహాన్ని పునరుద్ధరించుకునేందు కోసమే ఇక్కడికి వేల



సంఖ్యలో తరలివస్తారు. శివపార్వతుల వివాహ సమయంలో వారి చేతుల్లోని త్రిశూలం గంటలమోతలు, కల్యాణ వేదిక ప్రాంగణమంతా వర్షపు జల్లుగా కురిసే తలంబ్రాలు, శివసత్తుల పూనకాలు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. రుద్రాక్షలు మంగళసూత్రాలుగా, కాళ్లకు రాగిమట్టెలు, చేతికి త్రిశూలం ఇచ్చి వీరశైవులు వీరి పెళ్లి తంతును పూర్తి చేస్తారు.రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా సరే.. నవమి నాటికి జోగినిలు వేములవాడ చేరుకుంటారు. శివుడితో ధారణ పేరుతో తమ పెళ్లిళ్లు పునరుద్ధరించుకుంటారు. ఈ సంఖ్య లక్ష వరకు ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. సీతారామ కల్యాణానికి ముందే శివపార్వతులు కొత్త దుస్తులు ధరించి, నుదుట పెద్ద బొట్టుతో, తలపై జీలకర్ర బెల్లం, చేతిలో త్రిశూలం, భుజానికి జోలె, అక్షింతలు పట్టుకొని శివుడితో వివాహానికి సిద్ధమవుతారు. ఇందులో వైవాహిక జీవితం గడుపుతున్న వారు కూడా ఉన్నారు. అనారోగ్య కారణాలు, జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతరత్రా సమస్యలు తెలంగాణలో అనేక మందిని శివపార్వతులుగా మార్చడంలో దోహదపడుతున్నాయి. వేములవాడ దేవస్థానంలో శివపార్వతుల పెళ్లి తంతు వీరశైవులు నిర్వహిస్తారు.శివపార్వతులుగా మారేవారికి వీరశైవులు మెడలో రుద్రాక్షను మంగళసూత్రంగా వేస్తారు. కాళ్లకు రాగి మట్టెలు తొడిగి స్త్రీ, పురుష భేదం లేకుండా వారికి చీర కట్టిస్తారు. అనంతరం చేతికి త్రిశూలం ఇచ్చి శివుడితో పెళ్లి జరిపిస్తారు. దీంతో ఆయా స్త్రీ, పురుషులు శివపార్వతులుగా మారినట్టు భావిస్తారు. శివపార్వతులు కనీసం ఐదు ఇళ్లలో, శ్రావణమాసంలో కొన్ని వారాలపాటు భిక్షాటన చేస్తారు. శివుడిని పెళ్లి చేసుకున్న తరువాత శివుడి భార్యగానే కొనసాగుతున్న వారు ఉన్నారు. ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన జీవనం గడుపుతున్న వారు, కుటుంబ జీవన వ్యవస్థలో కొనసాగుతున్న వారిలో కొందరు నవమి రోజు వేములవాడ వచ్చి ఈ ధారణ కార్యక్రమంలో పాల్గొంటారు.సీతారాముల కళ్యాణ శుభ ముహూర్తాన శివుడుని వివాహం చేసుకున్నట్లు భావించే శివపార్వతులు సాయంత్రం జరిగే శోభాయాత్ర లో హల్చల్ చేస్తారు. శివపార్వతులు జోగినిలు హిజ్రాలు డిజే సౌండ్స్ తో దప్పు నృత్యాలు చేస్తూ హంగామా సృష్టిస్తారు. రాత్రి పొద్దుపోయే వరకు ఆడి పాడిన శివపార్వతులు మరుసటి రోజు పోచమ్మకు బోనాల సమర్పించి విందు భోజనాలు ఆరగిస్తారు. శివుడిని వివాహం చేసుకున్న శివపార్వతులు రాజన్న సన్నిధిలో మొక్కులు చెల్లించి తిరుగు ప్రయాణం అవుతారు.మహిళలు, పురుషులే కాదు.. లోకజ్ఞానం తెలియని ఆడపిల్లను శివపార్వతులుగా మార్చే శివుడితో పెళ్లి తంతు ప్రక్రియ ధారణ పేరుతో వేములవాడ రాజన్న సన్నిధిలో ఏళ్ల తరబడి సాగిపోతూనే ఉంది. అటు ప్రభుత్వం, ఇటు పోలీసు యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు చిన్నారుల పెళ్ళికి అభ్యంతరాలు చెబుతున్నా, పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చిందే తప్ప.. ఆచారం మాత్రం యధావిధిగా కొనసాగుతూనే ఉంది. దైవభక్తితో సాగుతున్న వింత ఆచారం వికృత రూపం దాల్చకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# లీగల్ ఫైట్‌కు రెడీ అవుతున్న తెలంగాణ

**హైదరాబాద్ :** ఏపీ సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ సర్కార్ న్యాయపోరాటానికి సిద్ధమైంది. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు ప్రధాన నదుల అనుసంధాన ప్రాజెక్టులైన గోదావరి–బనకచెర్ల లింక్ స్కీం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్)పై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఇటీవలనే ఆమోదం తెలిపింది.సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై న్యాయనిపుణులు, నీటి పారుదల శాఖ స్టాండింగ్ కౌన్సిల్స్, అడ్వకేట్ జనరల్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు 1980 నాటి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డును, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని (ఏపీఆర్ఏ) నేరుగా ఉల్లంఘిస్తోందన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలైన కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరులోని 1.9 మిలియన్ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2020 ఆగస్టులో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్)ను చేపట్టింది. ఈ పథకాన్ని కూడా సవాలు చేయాలని సమావేశం తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.గోదావరి, కృష్ణా నదీ జలాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటాను కాపాడుకుంటామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు?. నీటి పంపకాల ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి అవసరాలకు తీవ్ర ముప్పుగా



మారుతాయని చెప్పుకొచ్చారు.సంబంధిత రెగ్యులేటరీ అథారిటీల అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా ప్రాజెక్టులను చేపడుతోందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండబోదని? అక్రమ నిర్మాణాలు, నీటి మళ్లింపును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో ఈ అంశాన్ని లేవనెత్తుతామని ప్రకటించారు.రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టులో గోదావరి నది నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా 200 టీఎంసీల నీటిని రాయలసీమకు మళ్లించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేయాలని ప్రతిపాదించింది.పోలవరం లింక్ ప్రాజెక్టును 100 శాతం ప్రభుత్వ ఆధీనంలోని జల హారతి కార్పొరేషన్ పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.కోట్ల వ్యయంతో చేపట్టిన ఆర్ఎల్ఐఎస్ ప్రాజెక్టు ద్వారా సంగమేశ్వరం సమీపంలోని శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారు. శ్రీశైలం కుడి ప్రధాన కాలువ (ఎస్ఆర్ఎంసీ)లోకి పంపింగ్ చేసి నాలుగు జిల్లాల్లోని వివిధ సాగునీటి కాలువలకు నీరందించనున్నారు.ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్రస్థాయిలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంటుందని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే? సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), అపెక్స్ కౌన్సిల్ నుంచి ఆంధ్రప్రదేశ్ తప్పనిసరిగా అనుమతులు పొందలేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వీలు కల్పించే ఏపీ విభజన చట్టంలోని సెక్షన్లు 46(2), 46(3)లను ఉపయోగించుకుని కేంద్ర నిధులను పొందేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తోందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. అయితే ఇలాంటి నిబంధనలు చట్టబద్ధమైన అనుమతులు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను అధిగమించలేవని హెచ్చరించారు.

## విశాఖ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో అయన శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు

## పోలీసుల అదుపులో అహ్మద్ బాష

**కడప :** మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష సోదరుడు అహ్మద్ భాషా కడప పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం. అహ్మద్ బాషాను కడప పోలీసులు ఆదివారం ముంబై లో అరెస్ట్ చేసారు. సోమవారం ఉదయం భద్రత నడుమ కడపకు తెచ్చారు. నగర శివారులోని పోలీసు శిక్షణ కేంద్రంలో ఆయనను విచారిస్తున్నట్లు సమాచారం

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

**హైదరాబాద్ :** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో లో దారుణం జరిగింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్య షబానా పర్విన్ ను బండరాయి తో మోది హత్యకు భర్త బస్రత్ ప్రయత్నించాడు. కొండాపూర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి వద్ద ఘటన జరిగింది. దాడి అనంతరం భార్యను నడిరోడ్డు పై వదిలేసి భర్త పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## బాలుర వసతి గృహంలో వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్09(సూర్యరేఖ)**బీసీ వసతి గృహంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఓదెల మండలం తహశీల్దార్ కార్యాలయం బిసి వసతి గృహం ను పరిశీలించారు.తహశీల్దార్ కార్యాలయంలో పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,ధరణి దరఖాస్తులు పెండింగ్లో ఉంచవద్దన్నారు.వసతి గృహంలో రూ.9 లక్షలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు.

## గోదావరిఖనిలో ఎంపీ పర్యటన



**గోదావరిఖని,ఏప్రిల్09(సూర్యరేఖ)** పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం గోదావరిఖనిలో పర్యటించారు.ముందుగా మున్సిపల్ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎంపీని అంబేద్కర్ సంఘం నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు శాలువలతో సత్కరించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ..ఎన్టిపిసి నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విషయాన్ని కేంద్రమంత్రికి లేఖ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు.

## 27న రజోత్సవ వేడుకను విజయవంత చేయాలని బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం




**గోదావరిఖని,ఏప్రిల్09(సూర్యరేఖ)** రామగుండం నియోజకవర్గంలో పెద్దపెల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకొండ చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరుగుతున్న భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## గీత కార్మికులకు తీవ్ర గాయాలు



**పెద్దపల్లి,ఏప్రిల్09(సూర్యరేఖ)** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన బాలసాని జంపాయానే గీత కార్మికుడు బుధవారం తాటి చెట్టు పైనుండి కింద పడడంతో తలకు,కాలు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాల పాలై అస్వస్థకు గురైన బాలసాని జంపాయను ముత్తారం కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తీగల శ్రీనివాస్,ఇతర సభ్యులు కలిసి హుటాహుటిన చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బిజినెస్

## మాంద్యానికి ట్రంప్ ఆజ్యం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించనున్నారని అంతర్జాతీయ సంస్థలు గగ్గొలు పెడుతోన్నాయి. వాణిజ్య యుద్ధానికి తెర లేపి ఇప్పటికే స్టాక్ మార్కెట్లను కుప్పకులేలా చేసిన ట్రంప్ విధానాలు మరిన్ని ప్రమాదాలను సృష్టించనుందని హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది చివరి నాటికి ఆర్థిక మాంద్యం చుట్టుముట్టనుందని భావిస్తున్నాయి. ట్రంప్ టారిఫ్ చర్యలు ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టబోతున్నాయని దిగ్గజ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ విశ్లేషించింది. ట్రంప్ చర్యల వల్ల అమెరికాలో మాంద్యం వచ్చే అవకాశం 60 శాతానికి చేరుకుందని అంచనా వేసింది. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది చివరి నాటికి మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని విశ్లేషించింది. సంక్షోభం రావడానికి గతంలో 40 శాతం అవకాశాలుండగా.. ఇది ఇప్పుడు 60 శాతానికి చేరిందని పేర్కొంది. యూఎస్ వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద ప్రమాదంగా మారిందని తెలిపింది. ఈ పరిణామాలు స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)పై తీవ్ర పరిణామాన్ని చూపే అవకాశం ఉందని జిపి మోర్గాన్ సీఈఓ, ఆర్థిక నిపుణులు మైఖేల్ ఫెరోలి తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ 2025 చివరి నాటికి మాంద్యంలోకి జారుకోనుందన్నారు. ఫలితంగా ఉద్యోగ నష్టాలు తప్పవని తన నివేదికలో వెల్లడించారు. 2025 ద్వితీయార్థంలో జీడీపీ తగ్గుముఖం పడుతుందని తెలిపారు. మూడవ త్రైమాసికంలో 1 శాతం, నాలుగవ త్రైమాసికంలో 0.5 శాతం తగ్గుదల ఉంటుందని జెపి మోర్గాన్ అంచనా వేసింది. ఇది నిరుద్యోగానికి దారి తీయనుందని స్పష్టం చేసింది. జెపి మోర్గాన్ రిపోర్ట్ ప్రకారం.. అమెరికాకు దీటుగా ఇతర దేశాలు వేసే టారిఫ్‌లతో యూఎస్‌లో వస్తు ధరలు 1-1.5 శాతం



వరకు పెరుగుతాయి. దీంతో ద్రవ్యోల్బణం పెరగనుంది. ఇదే విధానాలు కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగ సృష్టి నిలిచిపోవడంతో పాటు, ఉన్న ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించొచ్చు. మాంద్యం వల్ల అమెరికాలో ఉద్యోగాలు ఊడిపోనున్నాయి. ఆర్థిక సంక్షోభం వల్ల నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరిగే అవకాశముంది. కొత్త ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయి. ఇందుకు ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాలే ప్రధాన కారణం. జెపి మోర్గాన్‌తో పాటు బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ప్రముఖ ఆర్థిక పరిశోధనా సంస్థలు ట్రంప్ చర్యలను తప్పుబట్టాయి. అధిక టారిఫ్‌లు అమెరికా ఆర్థిక వ్యవస్థను పతన దిశగా నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. ఈక్విటీ మార్కెట్లు ఇప్పటికే ఒత్తిడిలోకి జారుకున్నాయని హెచ్‌ఎస్‌బిసి పేర్కొంది. యూఎస్ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. ఎస్‌అండ్‌పీ గ్లోబల్ కూడా అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారిపోయే అవకాశాన్ని 35 శాతానికి పెంచింది. గోల్డ్‌మన్ సాచ్స్ వంటి కంపెనీలు అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లడం ఖాయమని ఇటీవలే పలు రిపోర్టుల్లో తెలిపాయి.

### అమూల్ బ్రాండ్ రెవెన్యూ లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చు




దేశంలోని ప్రముఖ డెయిరీ బ్రాండ్ అమూల్ రెవెన్యూ ఈ ఆర్థిక సంవత్సరంలో పది శాతం పైగా పెరిగి లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చు. అమూల్ పాలు, అనుబంధ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణం. గుజరాత్ సహకారర పాల మార్కెటింగ్ సమాఖ్య (జిసిఎంఎంఎఫ్) తన డెయిరీ ఉత్పత్తులను 'అమూల్' బ్రాండ్ కింద విక్రయిస్తుంటుంది. ఇంకా సంస్థ 16 జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలు సొంతంగా స్థానిక జిల్లా మార్కెట్లలో విక్రయిస్తుంటాయి. అమూల్ బ్రాండ్ మొత్తం రెవెన్యూ 202526లో లక్ష కోట్ల రూపాయలకు చేరుకోవచ్చునని, ఇంతకు ముందు సంవత్సరంలో అది సుమారు రూ. 90 వేల కోట్లుగా ఉందని జిసిఎంఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా 'పిటిఐ' ఇంటర్వ్యూలో చెప్పారు. 'జిసిఎంఎంఎఫ్‌లో మేము ఈ ఆర్థిక సంవత్సరంలో 14 శాతం వృద్ధితో రూ. 75 వేల కోట్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని మెహతా డిమాండ్ వృద్ధిని ఊహిస్తూ చెప్పారు. 18 సభ్య సంఘాల ద్వారా అమూల్ ఉత్పత్తుల సరాసరి మార్కెటింగ్ నుంచి టర్నోవర్ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 25 వేల కోట్లుగా ఉంటుంది. దీనితో మొత్తం రెవెన్యూ లక్ష కోట్ల రూపాయలకు చేరుతుంది.

### ఒక్క డాలర్‌కు 10 లక్షల రియాళ్లు ట్రంప్ దెబ్బకు ఇరాన్ కరెన్సీ కుదేలు



**టెహరాన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో ఇరాన్ ఆర్థికంగా కుదేలు అవుతోంది. ఇరాన్ కరెన్సీ రియాల భారీగా పతనమైంద. డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ ఏకంగా 1043000కు పడిపోయింది. మున్ముందు ఇది మరింత క్షీణించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్ రెండవ సారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియాల్‌పై ఒత్తిడి విపరీతంగా పెరుగుతోంది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలే ఇందుకు కారణం. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించారు. అంతే కాదు. బరాక్ ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి కూడా ట్రంప్ వైదొలిగారు. ట్రంప్ రెండవ విడత అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధమైన ఒత్తిడి కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల ఇరాన్‌పై భారీగా ఆంక్షలు విధించారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంస్థలను ట్రంప్ లక్ష్యంగా చేసుకున్నారు. అణు ఒప్పందంపై నేరుగా చర్చలకు రావాలని కోరుతూ ట్రంప్ ఇటీవల రాసిన లేఖపై ఇరాన్ సానుకూలంగా స్పందించలేదు. దీనితో ఇరాన్‌పై బాంబులు వేస్తామని ట్రంప్ ఒక ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

## తగ్గిన బంగారం, వెండి ధరలు..

బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. కాగా.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో స్టాక్ మార్కెట్లు, ఎల్లో మెటల్స్, క్రూడ్ ఆయిల్ ధరలు అతలాకుతలమవుతున్నాయి.. భారీగా పతనమవ్వడంతో రెండు రోజుల క్రితం బంగారం ధర భారీగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. కాగా.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పరుగులు పెడుతూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో స్టాక్ మార్కెట్లు, ఎల్లో మెటల్స్, క్రూడ్ ఆయిల్ ధరలు అతలాకుతలమవుతున్నాయి.. భారీగా పతనమవ్వడంతో రెండు రోజుల క్రితం బంగారం ధర భారీగా తగ్గింది. అయితే, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్నిసార్లు ధరలు తగ్గుతుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 07 ఏప్రిల్ 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.83,090, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.90,650 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది.. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.



హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.83,240, 24 క్యారెట్ల ధర రూ.90,800 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,090, 24 క్యారెట్ల రేటు రూ.90,650 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.83,090, 24 క్యారెట్ల ధర రూ.90,650 గా ఉంది.

## రూ. 39.25 కోట్లు ఖర్చు చేస్తే.. కావ్య నిండా ముంచేసిన ముగ్గురు..

ఐపీఎల్‌లోని ప్రతి ఫ్రాంచైజీ యజమాని తాము ఎంత డబ్బు ఖర్చు చేసినా, అది తమ జట్టుకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని కోరుకుంటారు. అదే క్రమంలో ఖర్చుకు వెనకాడకుండా ప్లేయర్లను కొనుగోలు చేస్తుంటారు. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ ఖర్చు చేసిన డబ్బుకు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఏకంగా రూ.39.25 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ యజమాని రూ. 39.25 కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన ముగ్గురు ఆటగాళ్లు.. ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, కావ్య మారన్‌కు పెద్ద తలనొప్పి మొదలైంది. గత ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్స్‌కు చేరుకుంది. అయితే, ఫైనల్‌లో కావ్య మారన్ జట్టు ఓడిపోయింది. అయితే, హైదరాబాద్ జట్టు ప్రదర్శనతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. అదే సమయంలో ప్రత్యర్థి జట్ల మనస్సుల్లోనూ ఓ భయాన్ని కలిగించింది. ఇటువంటి పరిస్థితిలో, కొత్త సీజన్‌లో కూడా ఈ జట్టు నుంచి ఇలాంటి ప్రదర్శనను ఆశించారు. కానీ, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ తప్ప, మిగతా మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలమైంది. దీనికి ప్రధాన కారణం జట్టు బ్యాటింగ్ లైనప్. అంచనాలు అందుకోవడంతో ఈ ముగ్గురు ఆటగాళ్లు విఫలమయ్యారు. ఇందులో ముఖ్యంగా కావ్య మారన్ భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసిన ఆ ముగ్గురు ఆటగాళ్ళు ఎక్కువగా నిరాశపరిచారు. ఇందులో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్, భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ ఉన్నారు. గత సీజన్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, హెడ్, అభిషేక్‌లను



రూ.28 కోట్లకు రిటైన్ చేసుకుంది. వారిద్దరికీ చెరో రూ.14 కోట్లు ఇవ్వాలని కావ్య మారన్ నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో, మెగా వేలంలో ఇషాన్ కిషన్ పై రూ.11.25 కోట్లు ఖర్చు చేశారు. సీజన్‌లో మొదటి మ్యాచ్ తప్ప ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్స్ వరుసగా విఫలమవుతూనే ఉన్నారు. తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో ఇషాన్ 106 పరుగుల తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. హెడ్ 67 పరుగులు చేయగా, అభిషేక్ కూడా త్వరగా 24 పరుగులు చేశాడు. ఆ తరువాత, ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు తరువాతి 4 మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యారు. తరువాతి 4 ఇన్నింగ్స్‌లలో హెడ్ కేవలం 81 పరుగులు మాత్రమే చేశాడు. అభిషేక్, ఇషాన్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ 4 ఇన్నింగ్స్‌లలో అభిషేక్ 27 పరుగులు చేయగా, ఇషాన్ కేవలం 21 పరుగులు మాత్రమే చేశాడు. ఇటువంటి పరిస్థితిలో కావ్యా మారన్ రూ. 39.25 కోట్లు వృథాగా మారాయని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.

### గుజరాత్ హ్యాట్రిక్



సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను గుజరాత్ జెయింట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ట్రివిస్ హెడ్‌లను త్వరగా పెవీలియన్‌కు చేర్చడంలో సఫలమైన సిరాజ్.. ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకున్న అంకిత్ వర్మతోపాటు సిమ్రన్‌జీత్‌లను ఔట్ చేశాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులకే పరిమితమైంది. అనంతరం గుజరాత్ జట్టు 16.4ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసి విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(61నాటౌట్), సుందర్(49), రూథర్ఫ్‌ఫోర్డ్ (35నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. తొలుత గుజరాత్ బౌలర్లు సిరాజ్‌కి తోడు ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులు చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోరు. హెన్రిచ్ క్లాసెన్ 27, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 22 నాటౌట్ (9 బంతుల్లో), అనికేత్ వర్మ 18, ఇషాన్ కిషన్ 17 పరుగులు చేశారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18) మరోసారి విఫలం కాగా... లోయరార్డర్‌లో వచ్చిన కమిందు మెండిస్ 1 పరుగుకే వెనుదిరిగాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4 వికెట్లతో రాణించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

# స్పోర్ట్స్

### ప్లే ఆఫ్స్ రేసు నుంచి హైదరాబాద్ ఔట్?




పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా ఓటముల పరంపర కొనసాగుతోంది. గుజరాత్ పై హైదరాబాద్ టాప్ ఆర్డర్ మరోసారి విఫలమైంది. దీని కారణంగా హైదరాబాద్ జట్టు 152 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ సీజన్‌లో వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కొంది. దీని కారణంగా హైదరాబాద్ జట్టు పాయింట్ల పట్టికలో పదో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, గుజరాత్ జట్టు నాల్గవ మ్యాచ్‌లో మూడవ విజయాన్ని నమోదు చేసింది. ఆరు పాయింట్లతో జట్టు మూడవ స్థానం నుంచి రెండవ స్థానానికి చేరుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి చెప్పాలంటే, తొలి మ్యాచ్‌లో 286 పరుగుల భారీ స్కోరు సాధించడం ద్వారా అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, ఆ తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో హైదరాబాద్ జట్టు 200 పరుగులు కూడా చేయలేకపోయింది. బ్యాటింగ్ వైఫల్యం కారణంగా హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు హైదరాబాద్ జట్టు విజయం వైపు పయనించకపోతే, గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన ఈ జట్టు త్వరలోనే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించే ఛాన్స్ ఉంది.

### ముగింపు దశకు ధోనీ క్రికెట్ కెరీర్



టీమిండియా మాజీ సారథి ఎంఎస్ ధోనీపై ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హెడెన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ధోనీ పనైపోయిందని, ఇప్పటికైనా అతడు ఈ వాషయాన్ని గనించాలని హితవు పలికాడు. చెన్నై, ఢిల్లీ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా కామెంట్రీ బాక్స్‌లో కూర్చున్న హెడెన్.. 'ఈ సీజన్‌లో ధోనీ జట్టును విజయతీరాలకు చేర్చడంలో విఫలమవుతున్నాడని, ధోనీ క్రికెట్ కెరీర్ ముగింపు దశకు చేరుకుందని, సిక్సర్తో 30 పరుగులు చేసిఅజేయంగా నిలిచాడు. నెమ్మదిగా బ్యాటింగ్ చేసినందుకు హెడెన్ ఎంఎస్ ధోనిని విమర్శించాడు. రన్ రేట్ వేగంగా పెరుగుతున్నప్పటికీ ఎంఎస్ ధోనీ, విజయ్ శంకర్ వేగంగా స్కోరు చేయలేకపోయారని చెప్పాడు. ధోనీ ఇప్పుడు క్రికెట్ వదిలి కామెంటరీబాక్స్ వద్దకు వచ్చి అతనితో కూర్చోవాలని సెటైర్ విసిరాడు. ఇప్పటికే లేట్ అయిందని, త్వరగా వచ్చేయ్ అంటూ హెడెన్ మాట్లాడాడు. రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ తర్వాత కూడా ధోనిపై ఇలాంటి వ్యాఖ్యలే చేయడం గమనార్హం.




# ప్రభాస్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టబోయిన రామ్ చరణ్..

## క్యాచ్ పట్టిన పవన్ కళ్యాణ్

లమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రం పెద్ది. ఈ మూవీ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతుంది. శ్రీరామనవమి సందర్భంగా మూవీకి సంబంధించిన గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో చరణ్ డైలాగ్స్‌తో పాటు ఆయన పర్‌ఫార్మెన్స్ అదిరిపోయింది. ఏదైనా నేలమీద ఉన్నప్పుడే చేసేయ్యాలి.. పుడాతామా ఏంటి మళ్లీ అంటూ ఉత్తరాంధ్ర యాసలో రామ్ చరణ్ చెప్పే డైలాగ్స్ కేక పుట్టించాయి.ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో రామ్ చరణ్ కొట్టిన సిక్స్ షాట్ మాత్రం హైలెట్ అని చెప్పాలి. రామ్ చరణ్ క్రీజ్ వదిలి ఫ్రంట్ పుట్ వచ్చి హ్యాండిల్ ను నేలకు కొట్టి మళ్లీ లేచి బంతిని బలంగా కొట్టడం గ్లింప్స్‌కి హైలైట్ అని చెప్పాలి. ఇది మెగా అభిమానులకి మంచి ఫీస్ట్‌గా మారింది. అయితే ఈ షాట్ వీడియోకు రకరకాలుగా క్రియేటివ్ వీడియోస్ చేస్తూ షేర్ చేస్తున్నారు. . తాజాగా ఓ నెటిజన్ షేర్ చేసిన క్రియేటివ్ వీడియో అదిరిపోయింది. ప్రభాస్ బౌలింగ్‌లో రామ్ చరణ్ బ్యాటింగ్ చేయగా, దాన్ని పవన్ కళ్యాణ్ క్యాచ్ పట్టుకున్నట్టు చేసిన ఓ మీమ్ తెగ వైరల్ అవుతుంది. ముగ్గురు హీరోలు ఒకే ఫ్రేములో కనిపించే సరికి ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఇదిలా ఉంటే రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాని ఈ సినిమా డిజాస్టర్ అయింది. ఇప్పుడు "పెద్ది" సినిమాపై మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఫస్ట్ షాట్ పేరిట వచ్చిన గ్లింప్స్ ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. 2026 మార్చి 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఏఆర్ రెహమాన్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.చిత్రంలో రామ్ చరణ్ మాస్ అవతార్‌లో కనిపించనున్నాడు. రంగస్థలం తర్వాత తిరిగి రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించిన సినిమా ఇదే కావడంతో మూవీపై అంచనాలు ఏర్పడ్డాయి.

# ఖతర్నాక్‌గా క్లీవేజ్ షోతో హీటెక్కిస్తున్న అమైరా దస్తూర్





# ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అనుకున్నా..

టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు చాలా తక్కువ. ఉన్నవాళ్లలో కూడా రెగ్యులర్ సినిమాలు చేసేవాళ్లు ఇంకా తక్కువని చెప్పొచ్చు. రీసెంట్ గా 'మ్యాడ్ స్క్వేర్'లో లైలా పాత్రలో కనిపించిన అలరించిన ప్రియాంక జవాల్కర్ తెలుగు బ్యూటీనే. అనంతపురంలో పెరిగిన ఈమె.. తాజాగా ఓ ఇంటర్వ్?యూలో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలో అనుభవాల్ని పంచుకుంది. 'నేను సినిమాల్లో ప్రయత్నిస్తున్నానని మా ఇంట్లో తెలుసు. అలా నాకు విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా'చిత్రంతో అవకాశమొచ్చింది. అయితే వారం రోజుల షూటింగ్ అయ్యేంత వరకు ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థలో నా మొదటి సినిమా. అసలు ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అని భయంగా ఉండేది.' 'అందుకే షూటింగ్ మొదలైన వారం వరకు ఈ సినిమాలో నేనే హీరోయిన్ ఎవరికీ చెప్పలేకపోయా. కాస్త నమ్మకం రాగానే ఇంట్లో చెప్పాను. అప్పుడు వాళ్లు కూడా సంతోషపడ్డారు. తర్వాత అందరికీ చెప్పుకొన్నాను' అని ప్రియాంక చెప్పుకొచ్చింది. షార్ట్ ఫిల్మ్ తో కెరీర్ మొదలుపెట్టిన ప్రియాంక.. 2017లో 'కలవరమాయే' మూవీతో హీరోయిన్ అయింది. కానీ ట్యాక్సీవాలా చిత్రంతో గుర్తింపు వచ్చింది. తర్వాత ఎస్ఆర్ కల్యాణ మండపం, తిమ్మరసు, టిల్లు స్క్వేర్ తదితర చిత్రాలు చేసింది. కాకపోతే ఈమెకు పెద్దగా గుర్తింపు రాలేదు.

# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ వచ్చేసింది. మైత్రి మేకర్స్ బ్యానర్‌లో వై రవిశంకర్, నవీన్ యేర్నేని ఈ మూవీని నిర్మించారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిష నటించారు. ఇప్పటికే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ తమిళ్ వర్షన్ ట్రైలర్ విడుదలైంది. ఏకంగా 35 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి ట్రెండింగ్‌లో ఉంది. ఫ్యాన్స్‌కు నచ్చే భారీ యాక్షన్ సీన్లు ఈ మూవీలో ఉన్నట్లు తెలుస్తోంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,